RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 109 శుక్రవారం, ఫిబ్రవరి 14 2025 , పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



## సాంకేతికరంగంలో సత్తాచాటాలి

● మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం గర్వంగా ఉంది ● మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని అవకాశాలు : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, 13 :** యువత సాంకేతి క రంగంలో తమ సత్తాను చాటా లని, అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్ విస్త రణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించ నున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజర య్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం

వివరాలు 2లో

## పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

● నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్
● విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా



వివరాలు 2లో



## అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

● రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం
● ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు
● ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్
● చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస

**వాషింగ్టన్,ఫిబ్రవరి 13 :** అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి

వివరాలు 2లో

## స్వరాష్ట్రంలో రైతులకు వేధింపులు

● లోన్ కట్టకపోతే గేటును ఎత్తుకెళ్తారా..?
● రుణమాఫీ చేయని సీఎంను మరీ ఏం చేస్తారు..?
● ఎక్స్‌వేదికగా బ్యాంకు సిబ్బందిపై తీరుపై కేటీఆర్ మండిపాటు

**హైదరాబాద్, 13 :** రైతులపై బ్యాంకు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని, కొన్ని సంఘటనలు చూస్తే మనసు చలిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా మండి పడ్డారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని..కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని.. మరి రైతులం దరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు. రుణం తీరలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని..



రుణమాఫీ చేయని సీఎం రేవంత్ రెడ్డిపై చూపించగలరా.. అని అన్నారు. పేద రైతు కు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా..

వివరాలు 2లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన




### - కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 :** బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చెయ్యడంతో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. మైతేయి, కుకీ తెగల మధ్య జరుగుతున్న ఘర్షణల కారణంగా మణిపూర్ అట్టుడు కుతోంది. ఈ క్రమంలో సీఎం రాజీనామా చేశారు. మణిపూర్ అల్లర్ల సందర్భంగా సీఎం బీరేన్ సింగ్ ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నారని, ఒక వర్గాన్ని కావాలనే రెచ్చగొట్టి అల్లర్లకు మద్దతు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సొంత పార్టీ నేతలే ఆయనపై విమర్శలకు దిగారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే విశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉండటం.. సొంత పార్టీ నేతలు విప్ ధిక్కరించి వ్యతిరేకంగా ఓటు వేసే పరిస్థితులు

వివరాలు 2లో

## బిఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

● క్యాసినో జూదానికి కేంద్రంగా చేశారు
● కెటిఆర్, సంతోష్ కనుసన్నల్లో ఫామ్‌హౌజ్ దందాలు
● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌజ్ కోళ్ళపందాల ఘటన దుమారం రేగుతోంది. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్, సంతోష్ కనుసన్న ల్లోనే పోచంపల్లి ఫాంహౌజ్ దందా నడిచిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపిం చారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో యువతను మత్తు లో ముంచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్యాసినో హబ్ గా కేటీఆర్ మార్చారని విమర్శించారు. బీఆర్ ఎస్ హయాంలో రాష్ట్రంలో రాక్షసపాలన సాగింది.

వివరాలు 2లో

## ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల ఉపసంహరణ



వివరాలు 2లో



వివరాలు 2లో

## మాలలతో మాదిగలే తట్టుకోలేదు...

● మహార్, నేతకాని కులస్థులు ఎలా తట్టుకుంటారు..?
● రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాలి
● మహార్, నేతకాని కులాలకు న్యాయం జరిగేలా చూస్తా : మందకృష్ణ మాదిగ

## కులగణనలో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

● సర్వేలో పాల్గొనని వారికోసం మరో ఛాన్స్
● మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**కరీంనగర్,ఫిబ్రవరి 13 :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రాష్ట్రాలన్నిం టికీ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొంత మంది సర్వేలో పాల్గొనకుండా తమ సమాచారాన్ని ఇవ్వక పోవడంతో ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగి ంచినట్లు చెప్పారు. భారాస నేతలు చెబుతున్నట్లు ఇది రీసర్వే కాదని పొన్నం స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనని భారాస నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా స్వామ్యం మీద విశ్వాసం ఉంటే భారాస అగ్ర నేతలు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపిం చుకోవాలన్నారు. కరీం



నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. 'భాజపా వ్యాపారులస్తుల అనుకూల పార్టీ. కులగణన, బీసీ, ఎస్సీ వర్గీకరణ ఆ పార్టీకి ఇష్టం లేదు. ప్రజల అకాంక్షలకి అనుగుణంగా తెలంగాణలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి.

వివరాలు 2లో

## సాంకేతిక రంగంలో సత్తాచాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలి పారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నందున.. పార్టీ అధిష్టానం సీఎం బీరేన్ సింగ్ తో రాజీనామా చేయించింది. మణిపూర్ లో మే 2023 నుంచి అల్లర్లు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. అల్లర్లను నివారించడంలో విఫలమయ్యారనే విమర్శల నడుమ.. ఆదివారం (ఫిబ్రవరి 9 సీఎం రాజీనామా చేశారు. దీంతో తాజాగా రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మే 2023 నుంచి మణిపూర్?లో తీవ్రమైన హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. నవంబర్ 7న జిరిబామ్‌లోని జైరాన్ గ్రామంలో హ్మార్ తెగకు చెందిన ఒక మహిళ, ముగ్గురు పిల్లలను మైతేయి మిలిటెంట్లు హత్య చేయడంతో మణిపూర్?లో మరోసారి అల్లర్లు తీవ్రరూపం దాల్చాయి. దీనికి ప్రతీకారంగా నవంబర్ 11న మైతేయి వర్గంపై కుకీ తీవ్రవాదులు ఎటాక్ చేశారు.

## కులగణనలో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సంస్థల ఎన్నికలు జరుగుతాయి. సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇది. రాజకీయ విమర్శల కొసమే భాజపా నేతలు బీసీలు, ముస్లింలపై విమర్శలు చేస్తున్నారు. ముస్లిం కమ్యూనిటీ లోని పేద ముస్లింలు బీసీలోనే కొనసాగుతున్నారు. బీసీలకు స్థా నిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తాం. బలహీన వర్గాలపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లును అడ్డుకొవద్దు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## చిలుకూరు పూజారిపై దాడికేసు

### - పోలీసుల అదుపులో మరో ఏడుగురు

**రంగారెడ్డి, 13** మొయినాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కేసు లో మరో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు తూర్పు గోదావరి, భద్రాచలం జిల్లాలకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. దాడి జరిగిన తర్వాత పరారీలో ఉన్న నిందితులలో గురువారం ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గత శుక్రవారం రాఘవరెడ్డి 20మంది అనుచరులతో కలిసి రంగరాజన్ ఇంటికి వెళ్లి దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి జరిగిన తర్వాత ప్రధాన నిందితుడు రాఘవరెడ్డితో పాటు మరికొంత మందిని అరెస్టు చేశారు. దీంతో మిగతా నిందితులు అప్పటి నుంచి పరారీలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**కామారెడ్డి,ఫిబ్రవరి 13 :** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు కామారెడ్డి ఎఎస్పీ చైతన్యరెడ్డి పేర్కొన్నారు. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ఏరియాలను ఎస్పీ పరిశీ లించారు. గతేడాది కాలంగా ఎక్కువగా యాక్సిడెంట్లు జరి గిన ప్రాంతాలను హాట్ స్పాట్‌లుగా గుర్తించి ప్రమాదాల నివారణ కు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు.అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్ రూమ్‌లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు శాఖ చర్యలు : పోలీస్ కమిషనర్

**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :** పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల కట్టడికి తీసుకుంటున్న ప్రత్యేక చర్యలలో భాగంగా వేగాన్ని నియంత్రించేందుకు150 సోలార్ బ్లీంకింగ్ బారికేడ్స్, అదేవిధంగా పోలీస్ శాఖలో ఎవిడెన్స్ ఆధారిత పోలీసింగ్ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్‌లను అందజేశారు. 10 డిజిటల్ కెమెరాలు, 27 బ్రీత్ ఎనలైజర్, 60 కంప్యూటర్ ట్యాబ్‌లు, 02 స్పీడ్ లేజర్ గన్స్, ఇతర పరికరాల తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్లో అందుబాటులో తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణకు సోలార్ బ్లింకింగ్ బారికేడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు నిరంతరం డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాని పోలీస్ అధికారులకు ఆదేశించిట్లు తెలిపారు. తప్పు చేసిన వారు చట్టం నుండి తప్పించుకోకుండా పోలీస్ శాఖలో ఎవిడెన్స్ ఆధారిత పోలీసింగ్



లో భాగంగా కేసుల విచారణ, డయల్ 100 కాల్స్ స్పందనతో పాటు వీడియో, ఫోటోగ్రాఫీ ఎవిడెన్స్ వచ్చే విధంగా ప్రతి పోలీస్ స్టేషన్ కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్ లు అంజేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా వేసేందుకు డిజిటల్ కెమెరాలు ఉపయోగించాలని పోలీస్ అధికారులు సూచించారు. రహదారులపై వేగంగా దూసుకెళ్తున్న వాహనాలను కట్టడి చేసేందుకు స్పీడ్ లేజర్ గన్స్ ను ఖమ్మం రూరల్, వైరా డివిజన్ ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీటు బెల్టు ధరించాలన్నారు.ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సిటిపోలీస్ యాక్ట్ అమలు చేస్తూ అ సాంఘిక కార్యాకాలపాలు, నేరాల నియంత్రణ, సైబర్ నేరాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల కట్టడికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రజలకు మరింత మెరుగైన సేవ లు అందించే లా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీకి గుర్తింపు రావడం శుభ పరిమాణం

**నేరేడుచర్ల( మన ప్రజాప్రతినిధి దినపత్రిక) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ జనసేన పార్టీకి ఎన్నికల గుర్తింపు ఇవ్వడం మంచి పరిణామమని ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు, హుజుర్నగర్ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు అనంతరం వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకరగౌడ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వర రావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు దశాబ్ద కాలనికి పైగా ఎంతో కష్టపడ్తూ ప్రజల కి చేరువ .అయ్యారని తెలియజేశారు. జనసేన పార్టీ కి ఎలక్షన్ కమిషన్ గాజు గ్లాసు గుర్తు ను శాశ్వతంగా కేటాయించడం పట్ల జనసేన నాయకులు, కార్యకర్తలు,వీరమహిళలు ఆనందం తో సంతోషం లో ఉన్నారని,ఈరోజు ప్రజలు పవన్ కళ్యాణ్ కు ఉన్నతమైన స్థాన్నాని కేటాయించారాని పవన్ కళ్యాణ్ డిప్యూటీ




సిఎం గా ఆంధ్రప్రదేశ్ మార్పు కు కష్టపడుతున్నారని తెలియ జేశారు.అలానే తెలంగాణ లో జనసేన పార్టీ రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉందని, పవన్ కళ్యాణ్ కూడా రానున్న రోజుల్లో తెలంగాణ కి వచ్చి ఎన్నికలకు దిశానిర్దేశం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు హుజూర్నగర్ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఉమ్మడి నల్గొండ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు రామగిరి శివ సాయి ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ గోవర్ధన్ కొమ్ము శీను కీసరి నరేష్ పెల్లుట్ల రమేష్ హరీష్ నాయక్ రాము సాయి వెంకటేష్ చందు అంజి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం అంచున మర్రికుంట బ్రిడ్జి

**సూర్యాపేట నేరడుచర్ల రహదారి**
**ప్రమాదం అంచున మర్రికుంట బ్రిడ్జి**
**ప్రభుత్వాలు మంత్రులు అధికారులు మారిన**
**మర్రికుంట బ్రిడ్జి రూపం మారలేదు**
**దశాబ్దాలు మారిన శిధిలావస్థకు చేరిన**
**మర్రికుంట బ్రిడ్జి రూపు మారలేదు**
**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పేరుకు మంత్రులు**
**ప్రమాదాలు జరిగినప్పుడే గుర్తొస్తుందా**
**ప్రభుత్వాలకు అధికారులకు**
**నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు ప్రభుత్వాలు**
**ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను**
**గుర్తించి అక్కడ స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు**
**ఏర్పాటు చేయాలి.**
**రోడ్డు ప్రమాదాల జరిగే ప్రాంతాలను**
**పరిశీలించి అక్కడ తగిన చర్యలు తీసుకోవాలి**
**రోడ్డు ప్రమాదాలను నివారించడానికి**
**ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి**
**గత కొన్ని సంవత్సరాల నుంచి బ్రిడ్జి నిర్మాణం**
**కాకపోవడం వల్ల అనేకమంది**
**వాహనదారులు రాకపోకలు బ్రిడ్జి ప్రభావం**
**వలన యాక్సిడెంట్ జరిగి ఎంతోమంది ప్రజల**
**ప్రాణాలు కోల్పోతున్నారు హాట్ స్పాట్ గా**
**గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి స్పీడ్**
**బ్రేకర్లు ఏర్పాటు చేయాలి, హెచ్చరిక బోర్డులు**
**తక్షణమే ఏర్పాటు చేయాలి**

**మనప్రజాప్రతినిధి//మర్రికుంట :** బ్రిడ్జి పునరా వృతం చేయాలి వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నకానీ పట్టించుకోని సంబంధింత అధికారుల హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం ఇంకా రాత్రిపూట వెళ్లే వాహనాదారులకు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి బ్రిడ్జి తక్షణమే ఏర్పాటు చేయాలి అని ప్రజలు వేడుకుంటున్నారు ప్రమాదాల నివారణ కోసం అధికారుల స్పందించి నిర్మాణం చేపడితే ప్రమాదాలు మూలమలుపు వద్ద బ్రిడ్జి చేపడితే ప్రమాదా లు తగ్గుతాయని వాహనదారులు స్థానికులు కోరుతున్నారు బ్రిడ్జి పైన ఒక వాహనం వెళ్ళేటప్పుడు ఇంకో వాహనం ఎదురెదురుగా వస్తున్నప్పుడు ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నారు రెండు వాహనాలు బ్రిడ్జి పైన ఒకేసారి రావడం వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు ద్విచక్ర వాహనదారులు మరియు లారీలు బస్సులకు ఇబ్బందికి గురవుతున్నారు. అందరూ మంత్రులుగా వ్యవహరించారే తప్ప ఇలాంటి ప్రమాదకరమైన బ్రిడ్జిపై స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది దశాబ్ద కాలంగా ఈ బ్రిడ్జి ప్రమాదంలో ఉన్న ఆనాటి ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈనాటి ప్రతిపక్షాలు ఉన్న బిఆర్ఎస్ కానీ ఈరోజు కాంగ్రెస్







ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ఈ బ్రిడ్జిపై ఇలాంటి ప్రేమ చూపలేదు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అందరు మంత్రులుగా వ్యవహరించారు తప్ప ఇలాంటి ప్రమాదకరమైన బ్రిడ్జిపై ఇప్పటివరకు ఎవరు స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది ముక్కు మీద వీలు వేసుకుంటున్న ప్రజలు మంత్రి జిల్లా అయి ఉండి కూడా బ్రిడ్జి నిర్మాణం చెయ్యకపోవడం ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే వారి తప్ప ప్రమాదాన్ని గుర్తించి స్పందించే మంత్రులు అధికారులు లేరని కొన్ని ఏళ్ల సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సూర్యాపేటకు వెళ్లే రహదారి గల మర్రికుంట బ్రిడ్జి ఈ గుడ్డి ప్రభుత్వాలు నాయకులు ప్రమాదం జరిగాక ప్రాణనష్టం జరిగాక పలకరించడానికి ముందస్తు ఆ కుటుంబాలకు సానుభూతి తెలియజేయడానికి నిలబడతారు, కానీ బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలు కాపాడడం మేలు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పెద్ద దుమారంగా ప్రజలలో గుసగుసలు కాంగ్రెస్ కంచుకోటైన ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడం పై ఇకనైనా ప్రభుత్వం మేలుకొని బ్రిడ్జి నిర్మాణం చేపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నిరుపేద జర్నలిస్టుకు తీవ్ర గాయాలు

### సహాయం కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్ట్

**మనప్రజాప్రతినిధి//ఆందోల్ :** అందోల్ నియోజకవర్గ పరిధిలోని ఉన్న గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అట్టి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం దినపత్రికలో ప్రచురించిన విలేకరి అయిన ముదిమాణిక్యం గ్రామానికి చెందిన మేతరి బాలరాజ్ గత రెండు రోజుల క్రితం కాల కృత్యాల నిమిత్యం సొంత నివాసంలో ఉన్న మరుగుదొడ్డిలోకి వెళ్లాడు ఈ క్రమంలో ప్రమాదవశత్తు కాలుజారి కింద పడిపోయాడు దాంతో ఆయనకు కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి ఆ గాయాలను చూసి కుటుంబ సభ్యులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు అక్కడి వైద్యులు పరిశీలించి ప్రైవేటు ఆసుపత్రిని సాంప్రదించాలని అక్కడి వైద్యులు తెలిపారు దీంతో ఆ కుటుంబ సభ్యులు ఆయనను సంగారెడ్డి లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు ఈట్టి వైద్యానికి సుమారు మూడు లక్షల వరకు ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు చెప్పడంతో ఆ కుటుంబ సభ్యులు బోరుణ విలపించారు తమది నిరుపేద కుటుంబం అయినప్పటికీ రికార్డితే



డొక్కానిండని తమ కుటుంబానికి పోషించాడానికి తీవ్ర ఇబ్బందిగా ఉంది రెక్క ఆడితే కానీ డొక్కానిండని పరిస్థితులలో ఉన్నాం అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమ కుమారునికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఆ కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టారు ఎవరైనా మనసున్న మారాజులు 9502774976 ఈ నెంబర్ కు ఫోన్ పే. గూగుల్ పే. ద్వారా ఎవరైనా తమకు తోచిన సహాయం అందించి ఆదు



కోవాలని వారి కుటుంబ సభ్యులు బోరున విలపించారు అంతేకాకుండా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పందించి ఒక జర్నలిస్టు వైద్యానికి తమ వంతు సహాయం అందించాలని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# మహిళ కానిస్టేబుల్ స్వప్న అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి

### సంతాపం వ్యక్తం చేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మరియు పోలీస్ అధికారులు సిబ్బంది యువ మహిళా కానిస్టేబుల్ ను కోల్పోవడం చాలా బాధాకరం

**మనప్రజాప్రతినిధి//చేర్యాల:** చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ స్వప్న వయసు 30 సంవత్సరాలు 2014 బ్యాచ్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో (బ్లడ్ క్యాన్సర్) హైదరాబాద్ ప్రైవేట్ అస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న తేదీ 12-02-2025 సాయంత్రం సమయమున పరమపదించారు. భర్త ఇద్దరు కొడుకులు సంతానం కలరు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. మహిళ



కానిస్టేబుల్ చిన్న వయస్సులో అకాల మరణానికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డిపార్ట్మెంట్ తరఫున రావలసిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ నిరేష్ మరియు చేర్యాల పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరియు



పోలీస్ అధికారులు సిబ్బంది స్వస్థలమైన బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు, అంత్యక్రియల గురించి ప్రభుత్వం తరఫున 30 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేసి ,అంత్యక్రియలలో పాల్గొన్నారు.

# ఎన్నికలేవైనా, రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకే :ఎస్ .ఐ.ఆర్ .వై.ఎఫ్ నేత చీళ్ళ

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 13 :** రాష్ట్రంలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల స్థానాలలో ఉప ఎన్నికలు వస్తాయని, పదికి పది స్థానాల్లో బిఆర్ ఎస్ గెలుస్తుందని ప్రకటించుకుంటున్న "కె.సి.ర్ ఫ్యామిలీ,ప్రస్తుతము జరుగుచున్న" ""టీచర్," గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలలో ఎందుకు పోటీ చేయడం లేదో దమ్ముంటె స్పష్టం చేయాలని సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ " నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు, బి.జె.పి తో లొపాయికారి ఒప్పందమా?లేక ఒక వేళ పోటీ చేస్తే, విద్యావంతులు, యువత, టీచర్లు, కే.సి.ఆర్ నియంత పాలనను గుర్తుకు తెచ్చుకుని తుక్కు, తుక్కుగా ఓడి స్తారని భయమా అని



వారు "కె.సి.ఆర్ ఫ్యామిలీ"ని ప్రశ్నించారు, ఉప ఎన్నికలొస్తే స్టేషన్ ఘన్ పూర్ " నుండి కడియం శ్రీహరి ఒడి పోయి తాటికొండ రాజయ్య గెలుపు ఖాయమంటున్న ఫిరాయిం పుల పితామహుడు కే.సి.ఆర్ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలవు గుర్రం రాజయ్య కు టిక్కెట్ ఎందుకివ్వలేదో చెప్పాలని వారు కే.సి.ఆర్ ను సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికలైనా స్థానిక సంస్థల ఎన్నికలైనా ఉపఎన్నికలైనా సరె బిఆర్ ఎస్ పార్టీ కి ఎంపీ ఎన్నికల ఫలితాలే పునరావృతమవుతాయని రాష్టంలో కాంగ్రెస్ గెలుపు నల్లేరు మిద నడకేనని వారు ధీమా వ్యక్తం చేశారు.

# పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 13 :** పదవ తరగతి విద్యార్థులకు మార్చి 21 నుంచి ఏప్రిల్ రెండవ తేదీ వరకు పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించి ప్రతి సబ్జెక్టుకు మొత్తం 100 మార్కులకు గాను 80 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. ఆయా సబ్జెక్టులకు సంబంధించిన నోట్స్ , ఇతర రికార్డులు ఆధారంగా మిగిలిన 20 మార్కులు (ఇంటర్నల్ మార్క్స్) కేటాయిస్తారు. ఈ అవకాశం ఈ ఒక్క సంవత్సరానికి మాత్రమే పరిమితం. సత్తుపల్లి మండలంలో బుధవారం అంతర్గత మార్కుల కేటాయింపుకు సంబంధించిన రికార్డుల పరిశీలనకు గాను సత్తుపల్లి మండల విద్యాధికారి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు సంబంధించిన 5గురు ప్రధాన ఉపాధ్యాయులను అంతర్గత మార్కుల పరిశీలన బృంద బాధ్యతలు చేపట్టారు. వీరు తెలుగు ,హిందీ, ఇంగ్లీష్,



ఆంగ్లము ,గణితము, సోషల్ సబ్జెక్టులకు సంబంధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో కలసి రికార్డుల పరిశీలన చేపట్టారు.గంగారం, కిష్టారం, తుంబూరు, రేజర్ల,ఎన్టీఆర్ నగర్, కాకర్లపల్లి, అయ్యవారిపేట, సత్తుపల్లి, సదాశివుని పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెడ్మాస్టర్ల ఆధ్వర్యంలో ఇంటర్నల్



మార్కుల పరిశీలన జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10వ తరగతి విద్యార్థులకు అంతర్గత మార్కులు(20) ఉండవు. మొత్తం 100 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది.

# బీసీ రిజర్వేషన్ల పట్ల, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

**హైదరాబాద్( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) :** ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల గణనను బీసీ సంఘాల ఒత్తిడి మేరకు మరో దఫా చేపట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలిపారు.గురువారం నాడు వారు హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో... తొలి సర్వేలో పాల్గొనని వారు ఈనెల 16 నుంచి 28 దాకా సర్వేలో పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ బీసీ సంఘాలు కూడా కృషిచేసి కుల గణన నూటికి నూరు శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కుల గణన పట్ల గొంతు చించుకుంటున్న కేటీఆర్ హరీష్ రావు మరియు కెసిఆర్ లు కూడా కులగణలో పాల్గొని నమోదు చేసుకుని వాళ్ల పార్టీ కార్యకర్తలు ఎవరైనా వీరిలాగే తొలి సర్వేలో పాల్గొనకుండా తప్పించుకున్న వారిని కూడా సర్వేలో పాల్గొనెలా చూడాలని వారు హితవు పలికారు ఈనెల 28వ తేదీ సర్వే పూర్తికాగానే రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి, బిల్లు ఆమోదం



పొందేలా చేయాలని ఆమోదించిన బిల్లును కేంద్రానికి పంపించాలని, అఖిలపక్షంతో కూడిన బృందాన్ని కేంద్ర ప్రభుత్వ వద్దకు తీసుకెళ్లి కేంద్రాన్ని ఒప్పించేలా తగుకార్యాచరణ రూపొందించాలని రాష్ట్రంలోని బిజెపి మంత్రులు ఎంపీలు బీసీ రిజర్వేషన్లు మరియు దేశవ్యాప్త కులగణనపై కేంద్ర ప్రభుత్వంపై



ఒత్తిడి తెచ్చి బీసీలకు న్యాయమైన వాటా అని రంగాల్లో లభించే విధంగా చిత్తశుద్ధితో కృషి చేయాలని లేనిచో బిజెపికి పుట్టగతులు ఉండవని వారు హెచ్చరించారు తమిళనాడు తరహాలో 70% రిజర్వేషన్ ను తెలంగాణలో కూడా అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని వారు కోరారు.

## హరీష్ రావు ను కలిసి రా ఎమ్మెల్యే మాణిక్ రావు



**హైదరాబాద్//మన ప్రజా ప్రతినిధి:** మాజి మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు కలిసిన జహీరాబాద్ శాసన సభ్యులు శ్రీ కొనింటి మానిక్ రావు ఈ రోజు మాజీ మంత్రి హరీష్ రావు హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు , బి అర్ ఎస్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మాజి ఎంపీటీసీ రాములు,దత్తు రెడ్డి ,పీజీ శంకర్ తదితరులు.

## విశ్రాంత ఉపాధ్యాయులు, గంగారం మాజీ సర్పంచ్ రాచమళ్ళ మృతి



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 13 :** విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు, సత్తుపల్లి మండలం గంగారం గ్రామ మాజీ సర్పంచ్ రాచమళ్ళ కృష్ణమూర్తి గురువారం అనారోగ్యంతో మృతి చెందారు.ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో వివిధ పాఠశాలలలో ఆయన ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేసారు.ఉద్యోగంలో చేరకముందు గంగారం గ్రామ పంచాయతీ సర్పంచిగా పనిచేసారు.ఉద్యోగ విరమణ తరువాత ప్రజాసేవా కార్యక్రమాలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘంలో చురుకుగా పనిచేశారు. గురువారం తెలంగాణ రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాచమళ్ళ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి భౌతిక కాయానికి నివాళి ఘటించారు.యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్‌లతో పాటు నాయకులు సాంబశివరెడ్డి, జి.కృష్ణయ్య,బోడేపూడి బాబు,పిడి.రాజు,మధుసూదన రాజు తదితరులు సంతాపం తెలిపారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై హరీష్ గౌడ్

### మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన అక్బర్ పేట్ భూంపల్లి ఎస్సై హరీష్ గౌడ్

**మన ప్రజా ప్రతి నిధి//అక్బర్ పేట్ భూంపల్లి:** ఎస్సై హరీష్ గౌడ్ మాట్లాడుతూ అతి కొద్ది సమయంలోనే ప్రజల మన్నులను పొందడం అభినందనీయం ప్రస్తుతం ప్రజాస్వామ్యంలో పత్రికల ప్రాముఖ్యత చాలా అవసరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎప్ప



టికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడంలో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంది ప్రజలకు ప్రభుత్వాలకు వారదుల ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలిక్కితీస్తూ ప్రజల మనుగడను గెలుచుకున్న మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ప్రజా ప్రతినిధి టివి ఛానల్ అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు మన ప్రజాప్రతినిధి టీవీ ఛానల్ చాలా రిపోర్టర్ లు మల్లేశం, అంబటి భాను తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన దుబ్బాక సీఐ శ్రీనివాస్

### మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన దుబ్బాక సీఐ శ్రీనివాస్, మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రజా ప్రతినిధి టీవీ ఛానల్ రిపోర్టర్ మల్లేశం, అంబటి భాన్ పాల్గొన్నారు

**మనప్రజాప్రతినిధి//దుబ్బాక:** దుబ్బాక సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ అతి కొద్ది సమయంలోనే ప్రజల మన్నులను పొందడం అభినందనీయం ప్రస్తుతం ప్రజాస్వామ్యంలో పత్రికల ప్రాముఖ్యత చాలా అవసరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి



తెలియజేయడంలో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంది ప్రజలకు ప్రభుత్వాలకు వారదుల ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలిక్కితీస్తూ ప్రజల మనుగడను గెలుచుకున్న మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక అని అన్నారు

# సేవ గుణాన్ని చాటుకున్న డీ ఏం ఎచ్ ఓ సూర్యాపేట (లయన్స్ )



**మనప్రజాప్రతినిధి// తిరుమలగిరి:** 13 2 2025 గురువారం రోజున లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కోటచలం డిఎంహెచ్వో సూర్యాపేట గారిపెల్లి రోజు సందర్భంగా పనిగిరి జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో సీలింగ్ ఫ్యాన్స్ 3 ఇవ్వడం జరిగది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లైన్స్ క్లబ్ అధ్యక్షులు లైన్ సోమేష్ లైన్ ట్రెజరర్ డా.రమేష్ మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ లైన్ గిరి గౌడ్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే చర్యలు తప్పవు : వైరా ఏసీపీ రహెమాన్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :** ఏసీపీ కార్యాలయం వైరా సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధం గా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏసీపీ రహె మాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాట్సప్ ఫేస్బుక్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలి గించే విధంగా, ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు.ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారు అని తెలిపారు.ఇలాంటి చర్య లను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుంద ని తెలిపారు. అనుచిత పోస్ట్‌లను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. కాబట్టి, సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని సూచించారు.

# రాంపల్లి గ్రామంలో ట్రాక్టర్ పరికరాలు చోరీ గుర్తు తెలియని దుండగులు

**దొంగతనాలతో రైతు ఆందోళన**



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** సిద్ధిపేట జిల్లా కొండపాక మండల పరిధి లోని రాంపల్లి గ్రామానికి చెందిన బొమ్మ నర్సింలు ట్రాక్టర్ టీఎస్ 36 జె 4052 రిజిస్ట్రేషన్ నంబర్ గల ట్రాక్టర్‌ను గుర్తు తెలియని దుండగులు బుధవారం రాత్రి చోరీ చేశారని రైతు వాపోతున్నారు. రోజు మాదిరిగానే తన వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి చూడగా ట్రాక్టర్ ట్రాలీ తో సహా లేక పోవడం రైతు ఆందోళన చెందాడు, రోజు మాదిరిగా తన వ్యవసాయ పొలం వద్ద పార్కింగ్ చేసి ఉంచిన ట్రాక్టర్ లేకపోయేసరికి, స్థానికుల సహాయంతో ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా పోయిందని, వెంటనే త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వెళ్లి పిటిషన్ ఇవ్వడం జరిగిందన్నారు, ఎవరికైనా కనిపిస్తే ఈ నంబర్లకు 8897926272,9959656095 సమాచారం ఇవ్వాలని రైతు, బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# స్వరాష్ట్రంలో రైతులకు వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకోవాలని, రైతులు అంతా గమనిస్తున్నారని.. ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని కేటీ ఆర్ వ్యాఖ్యానించారు. కాగా బ్యాంకులో తీసు కున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధి కారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామం లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతులలో తండా మంజుల, మద్దెబోయిన ప్రేమలతలకు పాడిగేదెల కోసం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉన్న డీసీసీబీ రూ.8.72 లక్షల రుణం 2021 అక్టోబరులో ఇచ్చింది. ఒక్కో గ్రూపునకు ఐదుగురు చొప్పున రెండు గ్రూపుల్లో మొత్తం 10మంది తలా ఒక పాడిగేదె కొన్నారు. కొంత అప్పు కట్టినా రెండు గ్రూపులు కలిపి మొత్తం రూ.7 లక్షల బాకీ చెల్లించలేదు. వాస్తవానికి 2023లోనే ఈ రుణ వాయిదాలు పూర్తి కావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు 2023 అక్టోబరులో లీగల్ నోటీసులు పంపారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం లబ్ధిదారుల ఇంటికి బ్యాంకు సిబ్బంది లీగల్ నోటీసులు ఇవ్వడానికి వెళ్లారు. గట్టిగా అడగడంతో రూ.3 లక్షలు చెల్లించారు. అయితే రెండు రోజుల్లో మొత్తం చెల్లిస్తామన్నా వినకుండా బ్యాంకు సిబ్బంది తమ ఇంటి గేట్లు తీసుకెళ్లారని మద్దెబోయిన ప్రేమలత ఆరోపించారు. అయితే వారే తమ గేట్లు తీసుకెళ్లమన్నారని డీసీసీబీ కొడకండ్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి తెలిపారు.

# బిఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ డ్రగ్స్ తో తెలంగాణను నాశనం చేశారు.. బినామీలకు క్యాసినో, కోళ్ల పందాలు అప్పగించారని అన్నారు. కేటీఆర్, సంతోష్ కుమార్ లకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. బీఆర్ ఎస్ హయాంలో సన్ బర్న్ పార్టీలో పేరుతో హైదరాబాద్ లో పాశ్చాత్య సంస్కృతిని తీసుకొచ్చిన చరిత్ర బీఆర్ ఎస్ నేతలదని విమర్శించారు. జన్వాడ ఫాం హౌ జ్ కేసులో డ్రగ్స్ ఇచ్చిన కేసులో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి లిందని అనుమానాలు వ్యక్తం చేశారు. అన్నారు. ఫాంహౌజ్ లలో క్యాసినో, పేకాట, కోళ్ల పందేలు ఆడి స్తూ తెలంగాణ సమాజాన్ని జూదం వైపు మళ్లిస్తున్నారని అన్నారు. కేటూర్ అండతోనే ఇలాంటి పనులు జరుగుతున్నాయన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన సిద్దిపేట వినాయక లా కాలేజీ విద్యార్థులు

**హైదరాబాద్ లో మన ప్రజాప్రతినిధి పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సిద్దిపేట వినాయక లా కాలేజీ విద్యార్థులు**

**ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేకరు**

**ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ప్రజాప్రతినిధి టీవీ ఛానల్ పనిచేస్తూ ప్రత్యేక పాత్ర పోషిస్తుంది**

**జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సము కోచంగా వార్తలు రాయాలి**









**మన ప్రజాప్రతినిధి సిద్దిపేట వినాయక లాకాలేజీ :** వినాయక లా కాలేజ్ విద్యార్థులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజాస్వామ్యంలో పత్రికల ప్రాముఖ్యత చాలా అవసరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడంలో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంది ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రజల మనుగడను గెలుచుకున్న మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ప్రజా ప్రతినిధి టీవీ ఛానల్ యాజమాన్యానికి ప్రేక్షకులకు రిపోర్టర్లకు వారు శుభాకాంక్షలు తెలిపారు ప్రజల మనసును గెలుచు కున్నారు నిరంతరం ప్రజా సమస్యలపై వార్తలు రాస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొ స్తున్నారని వారు అన్నారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యంలో పత్రికల ప్రాముఖ్యత చాలా అవసరం ఉందని తెలిపారు. ఇంకా మంచి వ్యాసలతో ఎలక్ట్రానిక్ మీడియా, పత్రిక మునుముందు ప్రజలను చైతన్యపరిచే వార్తలు ప్రజల ముందుకు తీసుకువచ్చేలా ఉండా లని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడములో ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంద న్నారు. ప్రజల పక్షాన పోరాడాలి ఎవరికి భయపడకుండా నిర్భ యంగా నిస్సము కోచంగా వార్తలు రాయాలి అని వినాయక లా కాలేజీ విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో లా కాలేజీ విద్యార్థి ని విద్యార్దులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ శ్రీ అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి వారి కమనీయ కళ్యాణం

**మనప్రజాప్రతినిధి//హాలియా:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుముల మండలం మారేపల్లి గ్రామంలో శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళ శాసనాలతో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి అలివేలుమంగ కల్యాణం మహోత్సవం వేద పండితుల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామాల నుంచి తండోపతండాలుగా ప్రజలు వచ్చి స్వామివారి తిరు కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు అంతేకాక నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి గారు ఈ కళ్యాణానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ కమనీయ కళ్యాణం గురించి ఆయన మాట్లాడుతూ మారపల్లి గ్రామంలో గత 400 సంవత్సరాల క్రితం వెలసినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి కోరుకున్న కోరికలను కొంగుబంగారమై తీరుస్తాడని ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రతి సంవత్సరం కల్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని నేను కూడా ఈ కళ్యాణానికి రావడం ఎంతో సంతోషదాయకంగా ఉందని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుని కోరుకున్నానని ఆయన అన్నారు ఆయన వెంట కుందూరు వెంకటరెడ్డి కాకునూరి నారాయణ రాజా రమేష్ యాదవ్ రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల మండలం వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి వడ్డగోని లక్ష్మయ్య ఎస్.కె అరుణ్ అంజద్ కోట్ల సూర్య ప్రకాష్ దేవాదాయ కార్య నిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు శేష భట్ల శేషాచార్యులు మరియుఅనుముల వినయ్ ఎస్కే సైదాం శంకర్ లింగస్వామి అనుముల అంజయ్య ఉత్సవ కమిటీ సభ్యులు మండే ఏడుకొండలు గాడిద సీనయ్య గండికోట సతీష్ గండు యాదయ్య అనుముల రాధమ్మ కోట్ల ఉపేందర్ మరియు గ్రామాలలోని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు







# నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :** మున్నేరు నదీ పరివాహక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురు వారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించి పారిశు ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచికంటి నగర్, బొక్కలగడ్డ మున్నేరు నదీ ప్రాంతంలో కాలినడకన నడిచి ఆ ప్రాంత నివాసితులతో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నీటీ ప్రవాహానికి అంతరాయం లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రైయిన్లకు ఉన్న మరమ్మత్తులు పూర్తి చేయాలని, సిసి ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి చెత్త సేకరణ బండి వచ్చేలా చూడాలని, 3 బ్రిడ్జిల వద్ద చెత్త అధికంగా ఉందని, వీటిని ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్నేరు నదీ పరివాహక ప్రాంతం మహిళలతో మాట్లాడుతూ, మహిళా సంఘాలు చర్చించుకొని టైలరింగ్, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, వాటి గ్రౌండింగ్ కు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాగా చూస్తున్నారా, వైద్యం అందుతుందా వివరాలు తెలుసుకున్నారు. అక్కడున్న మహిళా తన అమ్మాయికి కంటి చూపు సమస్య ఉన్నదని తెలుపగా, సదరం క్యాంపులో చూపుకు సంబంధించి పరీక్షలు చేసి సర్టిఫికెట్ మంజూరు చేస్తామని అన్నారు. గతంలో వరద బీభత్సం వచ్చిందని, భవిష్యత్తులో వరద కష్టాలు పునరావృతం కావద్దంటే మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దీనికోసం ఎవరి ఇళ్లయినా తీయాల్సి వచ్చినా నూతన ఇండ్లు అందించిన తర్వాత తొలగి స్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మున్నేరు నదీ వద్ద శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం దగ్గర ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద వద్ద కొబ్బరికాయ కొట్టారు. అక్కడ ఉన్న శివ సత్తులతో మాట్లాడుతూ, మున్నేరు వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, రిటైనింగ్ వాల్ నిర్మాణం అయిన తర్వాత గద్దెల వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సౌకర్యాల కొరకు చర్యలు చేపడ తామని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, జవాను, మునిసిపల్ అధికారులు, పాల్గొన్నారు.





# గ్రామపంచాయతీ సిబ్బందిపై బీజేపీ కార్యకర్తలు దాడి

**దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**బర్మ కొమురయ్య,తునికి మహేష్**





**మన ప్రజా ప్రతినిధి కొండపాక :** మండల కేంద్రంలోని కొండపాక గ్రామపంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న గజ్జె నరసింహులు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పై అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ముందు ఉన్న ఫ్లెక్సీలు బుధవారం రోజు తొలగించాడు, బిజెపి బిజెపి కార్యకర్తలు అదే గ్రామానికి చెందిన మా నాయకుని పిక్స్ లు ఎందుకు తొలగించినట్లు గ్రామ పంచాయతీ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. గురువారం రోజు నరసింహులు పరామర్శించిన తెలంగాణ గ్రామ పంచాయ తీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు బర్మ కొమురయ్య, తునికి మహేష్ గ్రామ పంచాయతీ సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామాల్లో పనిచేస్తున్న సిబ్బంది దళితలు కావున చిన్నచూపు చూస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నంత అధికారులు స్పందించి నరసింహులు వైద్య పరీక్షలు చేయించా లని డిమాండ్ చేశారు, నరసింహులు పై దాడి చేసిన దుండగుల ను కఠినంగా శిక్షించే జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, దాడి జరిగి మూడు రోజులు గడుస్తున్న ఇప్పటికీ అధికారులు స్పందించక పోవడం చాలా దారుణం అన్నారు, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి ఆందోళన చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తునికి శ్రీకాంత్, జలిగామ ప్రభాకర్, కార్మికులు నరసింహులు, సుధాకర్, చంద్రయ్య తోపాటు పాల్గొన్నారు.